జిందాల్ పరిశ్రమకై సేకరించిన భూములను తిరిగివ్వాల్సిందే..

ఆదివాసీల హక్కులు హరించే అటవీ చట్టాలను పూర్తిగా రద్దుచేయాలి

– ఏఐకెఎంకె అఖిల భారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆశిష్ మిట్టల్

విశాలాంధ్ర–శృంగవరపుకోట: జిందాల్ పరిశ్రమ ఏర్పాటు కోసం రైతులు, ఆదివాసీల నుండి సేకరించిన భూములను తిరిగివ్వాల్సిందే. ఆదివాసీలు తమ హక్కుల కోసం, హక్కులను సాదించుకునేందుకు ఎటువంటి పరిస్థితుల్లోను వెనుకడుగు వేయకుండా పోరాటం చేయాలని ఏఐకెఎంకే అఖిల భారత సంఘ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అశిష్ మిట్టల్ పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలంలోని కిల్తంపాలెం పంచాయతీ శివారు కొత్త అడ్డతీగ గ్రామంలో జిందాల్ బాధిత రైతులు ఏర్పాటు చేసిన సభకు ఆయన ముఖ్య అతిదిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదివాసీలకు, రైతులకు అడుగడుగున అన్యాయం జరుగుతోందన్నారు. ఈ తరుణంలో వారంతా పోరాటాలు ద్వారా తమ హక్కులు సాధించుకోవాలని, వెనక్కి వెళితే తమ తర్వాతి తరం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఈ ప్రాం తంలో జిందాల్ పరిశ్రమ పేరుతో కారుచౌకగా ఆదివాసీల భూములను స్వాధీనం చేసుకుని యాజమానులు అను భవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కోటి విలువ చేసే భూములను కేవలం రూ.రెండు లక్షలకు దోచుకున్నారన్నారు. పరిశ్రమ రాకపోగా.. వీరికి ఉద్యోగాలు లేక ఆదివాసీల బతుకులు చిన్నాభిన్నం అయ్యాయన్నారు. ఆదివాసీలు తమ భూములు తిరిగి సాదించుకోవాలని సూచించారు. బాదితులకు ఇచ్చిన పరిహారం చెల్లింపులో పెత్తందారులు అమాయకులను దోచుకున్నారన్నారు వెంటనే కేంద్రప్రభుత్వం స్పందించి రైతుల భూములను తిరిగి రైతులు, ఆదివాసీలకు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ ప్రధాన కార్యదర్శి తాండ్ర ప్రకాష్, పీఓడబ్ల్యూ ప్రతినిధి ఎం.లక్ష్మి ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కన్వీనర్ సుర్ల వెంకటరమణ అరుణోదయ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె.నిర్మల, పిఓడబ్లూ జిల్లా అధ్యకురాలు ఊలం పార్వతి, ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు ఊలం మల్లేష్, నాయకురాలు వెంకటలక్ష్మి, కాకి దేవుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ఇలా వదిలేస్తారా..?

విశాలాంధ్ర–జామి: ప్రస్తుతం గ్రామాల లో శుద్ధి జలప్లాంట్‌లను ఏర్పాటు చేసేం దుకు పంచాయతీలు ముందుకు వెళ్తున్నాయి. అవసరమైతే దాతల సహకారం తీసుకుంటున్నాయి. ఈనేపథ్యంలో మండలం లోని చింతాడ గ్రామంలో గతంలో మాజీ ఎంపి టి.సుబ్బిరామిరెడ్డి నిధులతో శుద్ధి జల ప్లాంట్‌ను ఏర్పాటు చేసారు. కానీ ఇంతలో ఎన్నికలు రావడంతో పాటు కొత్త వ్యక్తులు తెరపైకి రావడంతో గతపంచాయతీ పాలకులు దీనికి తాళాలు వేసిన వైనం తెలిసింది. గ్రామంలో స్థానిక కోనేరు గట్టుపై శుద్దిజల ప్లాంట్‌ను ఏర్పాటు చేసారు. గత సర్పంచ్‌గా ఉన్న పద్మ హయాంలో దీనిని ప్రారంభించారు. కానీ ప్రస్తుతం సర్పంచ్‌గా అప్పాన సుబ్ర హ్మణ్యం ఎన్నికయ్యారు. అయితే ఎన్నికైన అనంతరం ఈప్లాంట్‌ను తెరుస్తారని భావించిన ప్రజలకు నిరాశే ఎదురైంది. కొత్త సర్పంచ్ పట్టించు కోలేదనే ఆరోపణలు వచ్చాయి. ఈవిషయమై సర్పంచ్‌ను వివరణ కోరగా గతంలో పని చేసిన సర్పంచ్ పద్మ ప్లాంట్‌కు సంభందించిన షెడ్డు తాళాలు ఇవ్వడంలేదని, ఇస్తే తాను పంచాయతీ తరుపున మరమ్మతులు చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకువస్తానని చెబుతున్నారు. ఇంతకీ విశేషమేంటంటే పాత సర్పంచ్, కొత్త సర్పంచ్ ఇద్దరూ ఒకే పార్టీ .. అదికూడా అధికార వైకాపా చెందిన వారు కావడం విశేషం..

సీతం కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర–విజయనగరంటౌన్ : స్థానిక గాజులరేగ లో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు జరిగాయి. మంగళవారం జరిగిన సంక్రాంతి సంబరాలలో విద్యార్థులను ద్దేశించి డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు ప్రసంగిస్తూ భావితరాలకు సంక్రాంతి శోభ తో ముడిపడిన తెలుగు వారి జీవన విధానాన్ని తెలియ పరిచేందుకే ఈ వేడుకలు నిర్వహించినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు తెలుగు అమ్మాయి–తెలుగు అబ్బాయి , రంగోలి, గాలిపటముల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు తెలుగు సాంప్రదాయం ఉట్టిపడే విధంగా దుస్తులను ధరించారు. ఈ వేడుకల్లో దివ్యాంగుల పాటల ప్రదర్శనలు, నృత్యప్రదర్శనలు, సీతం విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామ్మూర్తి డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు సతీమణి అనురాధ, బొత్స పూజిత, సత్య డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.వి. సాయి దేవమణి ,సీతం అధ్యాపక బృందం , కళాశాల సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్త్ వెల్నెస్ సెంటర్ ని సందర్శించిన జేడీ : రమేష్

విశాలాంధ్ర –డెంకాడ: మండలంలోని పినతాడివాడ హెల్త్ సెంటర్ ని మంగళవారం జాయింట్ డైరెక్టర్ రమేష్ సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న ఫ్యామిలీ డాక్టర్ల సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు ఇక్కడ అందుతున్న సేవలపై సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి రామేశ్వరి ప్రభ డెంకాడ వైద్యాధికారి భవాని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిహెచ్ సికి అదనపు సౌకర్యాలు

విశాలాంధ్ర–గజపతినగరం : గజపతినగరం సామాజిక ఆసుపత్రికి అదనపు సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని సానుకూలంగా స్పందించారు. జిల్లా పర్యటనకు సోమవారం విచ్చేసిన ఆమెకు గజపతి నగరం ఎమ్మెల్యే అప్పల నరసయ్య మంత్రి రజినీకి వింత పత్రాన్ని అందజేశారు. డిజిటల్ ఎక్సరే మిషన్లో సిహెచ్ సి లో ఏర్పాటు చేస్తే ఎంతోమందికి మెరుగైన వైద్యం తక్షణమే అందించడానికి వీలవుతుందని విన్నవించారు. జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాల్లో క్షతగాత్రులు కాకుండా ఐదు మండలాల ప్రజలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అనంతగిరి మండలంలోని గిరిజనులకు సిహెచ్ సి అందుబాటులో ఉందని వివరించారు వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణ బాబుకు ఎమ్మెల్యే అప్పల నరసయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు నారాయణ మూర్తి రాజు ఏఎంసీ చైర్మన్ ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు .

ఎంసెట్ ఉచిత కోచింగులకు స్క్రీనింగ్ టెస్ట్

విశాలాంధ్ర–భాడంగి/తెర్లాం: మండలంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాడంగి లో ఎంసెట్, ఏపీఆర్డీసి వ్రాసే విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇచ్చేందుకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో ఎంపిక అయిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించబడునని ప్రిన్సిపాల్ వి. శంకర రావు విశాలాంధ్ర విలేకరితో తెలిపారు.

డి.ఆర్.సి. సమావేశం వాయిదా

విశాలాంధ్ర–విజయనగరం: జిల్లా సమీక్షా సమావేశం వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ సూర్యకుమారి తెలిపారు. 6వ విడత జగనన్న తోడు కార్యక్రమం ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్న దృష్ట్యా అదే రోజున జరగాల్సిన జిల్లా సమీక్షా సమావేశం వాయిదా పడినట్లు తెలిపారు.

రీ సర్వే కు సహకరించాలి

భరణికం లో రైతులతో మాట్లాడిన కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర–పూసపాటిరేగ: మండలం భరణికం గ్రామంలో కలెక్టర్ సూర్యకుమారి మంగళవారం పర్యటించారు. భరణికం లో జరుగుతున్న రీ సర్వే ను పరిశీలించారు. అక్కడకు విచ్చేసిన రైతులతో మాట్లాడారు. రైతులు రీ సర్వే కు సహరించినప్పుడే వేగంగా సర్వే ప్రక్రియ పూర్తి అవుతుందని అన్నారు. రైతులు హాజరై సరిహద్దులను, కొలతలు సరి చూసుకోవాలని అన్నారు. సర్వే నాణ్యత గా ఉండాలని, ఖచ్చితంగా ఉండాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఓటర్ల జాబితా కు ఆధార్ సీడింగ్ వేగంగా చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందితో పలు పథకాల అమలు, హౌసింగ్, పారిశుధ్య కార్యక్రమాలు తదితర అంశాల పై సమీక్షించారు. స్పందన వినతులు పరిష్కారం క్వాలిటీ గాను, వేగంగా జరగాలన్నారు. పలు రికార్డ్ లను తనిఖీ చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ భాస్కర రావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర–దత్తిరాజేరు : మండలంలో గల పెదమానాపురం గ్రామంలో కోల వీధికి చెందిన 60 కుటుంబాలు తాగునీటి సమస్య గురించి మంగళవారం జడ్పిటిసి రౌతు రాజేశ్వరికి విన్నవించగా వెంటనే ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ ధనంజయ్ కి తెలియ చేసి త్రాగునీటి గురించి 60 కుటుంబాలు ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేశారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌటి వాడదాసు, ఉప సర్పంచ్ జి ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి వాసంతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గణేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

ప్రతి విద్యార్థి ఆంగ్లంలో భావవ్యక్తీకరణ చేయగలగాలి

సెంచూరియన్ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ రాజు

విశాలాంధ్ర–నెల్లిమర్ల: ప్రతి విద్యార్థి ఆంగ్లంలో భావవ్యక్తీకరణ చేయగల స్థాయిలో ఉండాలని సెంచూరియన్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫె సర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. మంగళవారం సెంచూరియన్ కెపాబిలిటీ అండ్ కాంపిటెన్సీ డెవలప్మెంట్ సెంటర్ (సిసిసిడిసి) ఆధ్వర్యంలో ఆంగ్ల భాష శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు వారాలపాటు జరిగే ఈ శిక్షణ అనంతరం విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేస్తామని తెలిపారు. ఈ రెండు వారాల్లో ఆంగ్ల భాష ఉచ్చారణలో లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. ఈ సందర్భంగా కొవ్విడి మాట్లాడుతూ నిత్యం సాధన చేయడం ద్వారా మంచి వక్తగా మారవచ్చన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమణారావు, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ఎస్ వర్మ, ప్రొఫెసర్ కృష్ణమూర్తి, పారా మెడికల్ డీన్ ప్రొఫెసర్ లక్ష్మీనరసింహాచార్యులు సిసిసిడిసి సభ్యులు బెనర్జీ, గోవిందరావు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి : ఎంపీపీ సురేష్

విశాలాంధ్ర–వంగర : వంగర రైతు ఉత్పత్తిదారుల కలెక్షన్స్ సెంటర్ నూతన భవన నిర్మాణ పనులను మంగళవారం ఎంపీపీ యు. సురేష్ ముఖర్జీ పరిశీలించారు. భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. పనులు వేగవంతం చేయడం వలన రైతులకు కొంతమేర ఉపయోగకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు కలవకుండా ఇలాంటి కేంద్రాలను మంజూరు చేయడం జరిగిందని ఎంత తొందరగా ముగిస్తే అంతగా రైతుకు ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం ఎఫ్. పిఓ గోవిందరావు శివం సర్పంచ్ ప్రతినిధి బి వెంకటప్పలనాయుడు తదితరులు ఉన్నారు.

పవన్ 'యువశక్తి' సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర–భోగాపురం: జనవరి 12న రణస్థలంలో జరిగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన యువశక్తి సభను విజయవంతం చేయాలని జనసేన యువశక్తి సభ ప్రచారకర్త పితాని బాలకృష్ణ పిలుపునిచ్చారు. మండలం ముంజేరు మిరాకిల్ ప్రాంగణంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో యువకులు హాజరయ్యే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. వైయస్ఆర్ ప్రభుత్వం తీరుపై అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని, జనసేన పార్టీని గెలిపించి అధినేత పవన్ కళ్యాణ్ సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. నెల్లిమర్ల నియోజవర్గ నాయకురాలు లోకం మాధవి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఎదుర్కొంటున్న సమస్యలు గురించి ముఖ్యగా యువత భవిషత్ గురించి అధినాయకుడు పవన్ ఈ సభలో మాట్లాడతారని, భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ, నెల్లిమర్ల మండలాల నుంచి 30 వేల మంది యువతను తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యం కూడా కల్పించి సభను విజయ వంతం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రీజనల్ కమిటీ మెంబర్ తుమ్మి.లక్ష్మీరాజ్, మూడు మండలాల జనసేన అధ్యక్షులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసులంతా చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తం : సీఐ

విశాలాంధ్ర–రామభద్రపురం: సంక్రాంతి పండగ సందర్భంగా పోలీసు లంతా చెక్‌పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు అన్నారు. మంగళవారం సాయంకాలం బైపాస్ జంక్షన్ లో ఉన్న అంతర్ జిల్లా చెక్పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు స్థానిక ఎస్సై సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలని చెక్ పోస్ట్ సిబ్బందికి సూచించారు. పండగ సందర్భంగా అక్రమంగా నిషేధిత వస్తువులైన గంజాయి, అక్రమ మద్యం కైని గుట్క వంటి వస్తువులు ద్విచక్ర వాహనాలు పైన కార్ల పైన బస్సుల పైన లారీలపైన తరలిపోకుండా గట్టిగా తనిఖీలు చేయాలని సిబ్బందికి కోరారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ బి.వి.రమణ ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి...

విశాలాంధ్ర–గజపతినగరం : మండలంలోని మధుపాడ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీనాయుడు ఆధ్వర్యంలో జరిగింది. పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజలు కు చేసిందేమీ లేదని ఈ అరాచక పాలనకు అంతమొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రదీప్ కుమార్ గోవిందరావు మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. .

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

విభజన హామీల సాధనకై విద్యార్థి సంఘాల బస్సు యాత్ర

విశాలాంధ్ర–విజయనగరం టౌన్: ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని ప్రత్యేక హోదా విభజన హామీల సాధనకై యువజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బస్సుయాత్ర విజయవంతం చేయాలని మంగళవారం బాలాజీ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ భవన్లో జరి గిన రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్ రుద్రప్రసాద్, ఏఐఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగభూషణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రామ్మోహన్, తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు వేములి చైతన్య బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు టీవీ రమణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ లు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ విభజన చట్టంలో పేర్కొన్న నిధులు, ప్యాకేజీలు, ఉన్నత విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు కల్పించలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ ,ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ తో పాటు విభజన హామీలు ఇవ్వాలన్నారు. ప్రత్యేక హెూదా ఉంటే కేంద్రం 90శాతం నిధులను గ్రాండ్‌గా ఇస్తుందని దీనివల్ల అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తుందన్నారు. వీటన్నిటి సాధనకై జనవరి 20 నుండి ఫిబ్రవరి 4 వరకు హిందూపురం నుండి ఇచ్చాపురం వరకు విద్యార్థి యువజన సంఘాలు బస్సుయాత్ర చేస్తామన్నారు. దీనికి విద్యార్థి యువజన సంఘాలు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎస్ సునీల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, నాయకులు రామకృష్ణ, వెంకటేష్, సతీష్, హర్షరవి ,మణికంత, జగదీష్ ,డివైఎఫ్ఐ సహాయ కార్యదర్శి సతీష్ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర–సీతానగరం: మండలంలోని జగనన్న ఇళ్లనిర్మాణాలు వేగవంతంగా పూర్తిచేయాలని హౌసింగ్ ఏఈ చల్లా జానకీరామ్ కోరారు. మంగళవారం ఆయన పెదబోగిలి, రంగమ్మ పేట లేఅవుట్లను సందర్శన చేశారు. లబ్ధిదారులు వేగవంతంగా నిర్మాణాలు చేయాలని కోరారు. మండలంలో ఇంతవరకు 1178 పూర్తి జరిగాయని చెప్పారు. వారికి బిల్లులు కూడా చెల్లింపు చేసామని తెలిపారు. 29 స్లాబ్ స్థాయిలోని, 154 ఆర్ ఎల్ స్టేజ్లోను, 449 ఇళ్ళు పునాదుల స్థాయిలో ఉన్నాయని చెప్పారు. మండలంలో ఇంకా 819 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదని చెప్పారు. సత్వరమే ఈలబ్దిదారులు నిర్మాణాలు చేయకపోతే రద్దు చేస్తా మని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్లు పప్పల కృష్ణ, సిహెచ్ సత్యం, లబ్దిదారులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు చరమగీతం పాడాలి : చిరంజీవులు



విశాలాంధ్ర –పార్వతీపురం రూరల్ : రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ బొబ్బిలి చిరంజీవులు అన్నారు మంగళవారం మండలంలోని గంగాపురం పంచాయతీ తాన్నవలస, పనసభద్ర గ్రామాల్లో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని అన్నారు కక్షపూరిత పరిపాలన సాగిస్తున్నారని ప్రతిపక్షాలకు కనీసం మాట్లాడే హక్కును హరించారని ఆరోపించారు కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు డి మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బోను దేవి చంద్రమౌళి అరకు పార్లమెంటరీ తెలుగు యువత ప్రతినిధి ఉపాధ్యక్షులు కె ప్రదీప్ రేపు ప్రదీప్ జాగాన రవిశంకర్ టిడిపి వెంకంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు రవిశంకర్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎం కార్తీక్ గంగాపురం టిడిపి నాయకులు తాండ తిరుపతి నాయుడు టిడిపి అభిమానులు పాల్గొన్నారు.

పుబ్బాడలో గడపగడప మన ప్రభుత్వం



విశాలాంధ్ర–సీతంపేట: మండలం పుబ్బడ సచివాలయం పరిధిలో పాలకొండ ఎమ్మెల్యే వి కళావతి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు నేరుగా అందిస్తున్నారని, అర్హులైనటువంటి వారు ఈ ఫలాలను నేరుగా పొంది సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే కళావతి తెలిపారు మన్యం ప్రాంతం అభివృద్ధికి ఈ ప్రభుత్వం పాటుపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

బిజెపి మోర్చా ఆల్ ఇండియా ప్రెసిడెంట్ లాల్ సింగ్ ఆర్యన్ కలిసిన అప్పారావు



విశాలాంధ్ర–పార్వతీపురం రూరల్: బిజెపి మోర్చా ఆల్ ఇండియా ప్రెసిడెంట్ లాల్ సింగ్ ఆర్యన్ విశాఖపట్నం వచ్చిన సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పారిశర్ల అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛములు ఇచ్చి సత్కరించారు. మంగళవారం ఈ సందర్భంగ్గా అప్పారావు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ మోర్చా విభాగం బలోపేతానికి కృషి చేయాలన సూచించారు అన్నారు. విజయనగరం పార్లమెంట్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు టోంపాల అప్పలరాజు ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ దుక్క ఆదినారాయణ , రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు దన్నన రాజేంద్ర లు ఆర్యన్ సన్మానం చేశారన్నారు.

అర్హులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర–పార్వతీపురం టౌన్: జిల్లాలో అర్హులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. అభ్యుదయ (ఎస్పిరేషనల్) జిల్లాల్లో అభివృద్ధి, ఆర్థిక కార్యకలాపాలుపై సంబంధిత శాఖల అధికారులు, బ్యాంక్ అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంకు అధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన అందరూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉండడం వల్ల ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలకు అర్హత లభిస్తుందని పేర్కొన్నారు. దీనిపై బ్యాంకుల వారీగా ఉన్న ఖాతాల వివరాలు రూపొందించి, షెడ్యూల్ ని వేయాలని అయన సూచించారు. మూడు నెలల కాలంలో అర్హులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండే లక్ష్యం సాధించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. లీడ్ బ్యాంకు మేనేజర్ జేఎల్ఎన్ మూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్పిరేషనల్ జిల్లాలలో పార్వతిపురం మన్యం జిల్లాను చేర్చడం జరిగిందని అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల్లో తక్కువ ప్రీమియంతో ఎక్కువ మొత్తం లాభం వస్తుందన్నారు. దీంట్లో నామమాత్రపు నిలువలు ఉంటే సరి పోతుందని, దీనిపై అందరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకానికి 18 నుండి 50 సంవత్సరాల వయస్సు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి 18 నుండి 70 సంవత్సరాలు వయస్సు ఉన్నవాళ్లు అర్హులని ఆయన తెలిపారు. ఆర్థిక సంబంధిత అవగాహన కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో చేపట్టుటకు తగిన అనుమతి అవసరమని చెప్పారు. బ్యాంక్ ఖాతాల ప్రారంభంలో విద్యార్థులు, ఉపాధి హామీ స్వయం సహాయ సంఘాల వారి పట్ల ఎక్కువ దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే.రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్ డి వి రమణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ ల ధర్నా



విశాలాంధ్ర–సాలూరు రూరల్ : అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సాలూరు తహశీల్దారు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ధర్నా అనంతరం తహశీల్దారు రామస్వామి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వై నాయుడు,అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ మాట్లాడుతూ అంగన్‌వాడీ ల న్యాయపరమైన డిమాండ్ లు పరిష్కరించాలని కోరారు.అంగన్‌వాడీ ల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ ఛార్జీలు పెంచాలన్నారు.గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయడంతో పాటు 5లక్షల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ అందజేయాలన్నారు. ర్యాలీలను,సభలను నిషేధిస్తూ జివో నంబర్ 1 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.వరలక్ష్మి, ఎ.నారాయణమ్మ, శశికళ, సత్యవతి, సత్యసూర్యకళ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర–భామిని: గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను అరికట్టాలని డిప్యూటీ డి.ఎం&హెచ్.వో కే.విజయపార్వతి అన్నారు. ఈ మేరకు మంగళవారం బత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో గల కాట్రగాఢ (బి) గ్రామంలో వైద్యాధికారి కే.రవీంద్ర అధ్యర్వంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డి.ఎం.డి.హెచ్.వో పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులు, తల్లిదండ్రులు తో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను అరికట్టాలని, బాలికలకు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు.వైద్య శిబిరంలో పలువురికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులు ఎమ్మెల్యే జోగారావు పంపిణీ

విశాలాంధ్ర–పార్వతీపురం రూరల్ : ఎమ్మార్ నగరం గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రేషన్ కార్డు మంజూరు చేయించి మంగళవారం ఎమ్మెల్యే అలజంగి జోగారావు పంపిణీ చేశారు. ఇటీవల ఎంఆర్ఆర్ గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన వినతలు మేరకు చర్యలు చేపడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు తమకు ఇంతవరకు రేషన్ కార్డులు లేవని వారు తన దృష్టికి తీసుకువచ్చిన సందర్భంగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సాంకేతిక సమస్యలను పరిష్కరించిన ఫలితంగా అర్హత గల లబ్ధిదారులకు ఇటీవలనే కొత్త రేషన్ కార్డులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు కార్యక్రమంలో ఎంపీపీ మజ్జి శోభారాణి, సర్పంచ్ వంగపండు లక్ష్మి,ఎంపీటీసీ బడే రామారావు, వంగపండు తదితర్లు పాల్గొన్నారు.

వెంగళరావు సాగర్ సాగునీటి కాలువ పనులు

కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలన

విశాలాంధ్ర–మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో సంబర గ్రామంలో వెంగళరావు సాగర్ సాగునీటి కాల్వపనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చెముడు గ్రామం వద్ద కాలువ లైనింగ్ పనులు సాలూరు మండలం లక్ష్మీపురం వద్ద హెడ్ వర్క్స్ పనులు మంగళవారం పర్యవేక్షించారు ప్రాజెక్టు కూడి ప్రధాన కాలువ ద్వారా ప్రధాన కాలువ ద్వారా మక్కువ సీతానగరం బొబ్బిలి మండలాల పరిధిలో సుమారు 16150 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

అంగన్వాడీ సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలి

విశాలాంధ్ర–సీతానగరం: అంగన్వాడి సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలని, ముఖ హజరు నుండి మినహాయింపు ఇవ్వాలని, మౌళిక వసతులు కల్పించాలని కోరుతూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారంతా ధర్నా నిర్వహించారు. వినతిపత్రాన్ని తహశీల్దార్ ఎన్వీ రమణకు అందజేసారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి నిర్దేశిత ఇళ్ల లక్ష్యాలను పూర్తిచేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర పార్వతీపురం/బెలగాం: ఉగాధి నాటికి నిర్దేశిత ఇళ్ల లక్ష్యాలను పూర్తిచేయాలని, లే అవుట్ లలో నిర్మాణాలు పూర్తిచేస్తుకున్న ఇళ్లకు కరెంటు, మంచినీరు సదుపాయాలను కల్పించాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. హౌసింగు, గ్రామీణనీటిసరఫరా, నరేగాపనులు, పంచాయతీ, రెవిన్యూ శాఖల ద్వారా అమలవుచున్న ప్రభుత్వ పథకాల లక్ష్యాల ఛేదనపై మండల అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఉగాధినాటికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా జిల్లాకు కొత్తగా ఇళ్లు మంజూరయ్యాయని, వాటికి రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలన్నారు. నిధులు అందుబాటులో ఉన్నాయని కావున పూర్తిచేసిన పనులకు సంబంధించిన బిల్లులను చెల్లింపుల కొరకు పంపించాలని తెలిపారు. గత రెండు నెలలుగా సోమవారం నాడు స్టేజ్ అప్గ్రేడేషన్ సున్నా శాతం నమోదు కావడం పై ఇంజనీరింగు అసిస్టెంట్లనుండి సంజాయిషీ తీసుకోవాలన్నారు. వారి అటెండెన్స్ తనిఖీ చేయాలని ఆదేశించారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు శాఖలతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఆదేశాలననుసరించి అన్ని శాఖలఅధికారులు చెప్పిన ప్రతి పని చేయాలన్నారు.నరేగా పనులకు రోజువారీ లక్ష్యానికి మించి కూలీలను పనులకు తీసుకురావాలని, రోజుకు కనీసం నలభైఅయిదువేల మందికి పని కల్పించాలని తెలిపారు.జాయింటు కలెక్టరు ఓ. ఆనంద్ మాట్లాడుతూ మార్కెట్ గోదాములు, వి.ఎల్.సి.ఎ. సెంటర్లు, ఎస్.డబ్ల్యు.పి.సి. కేంద్రాల నిర్మాణాలకు కావలసిన స్థలసేకరణ పూర్తిచేయాలన్నారు. ధాన్యం సేకరణకు సంబంధించి ఇరవై అయిదువేల మెట్రిక్ టన్నులకు మిల్లర్ల నుండి ఎక్నాలడ్జెమెంటు జనరేట్ కాలేదని, మిల్లుల వద్ద అన్ లోడ్ చేసిన సరకుకు కూడా కొన్నిచోట్ల ఎక్నాలడ్జెమెంటు జనరేట్ చేయలేదని, ఇరవై నాలుగు గంటల లోపుల మిల్లులకు పంపిన మొత్తం ధాన్యానికి ఎక్నాలడ్జెమెంటు జనరేట్ కావాలని, లేనిచో మండల ప్రత్యేక అధికారులు భాధ్యత వహించవలసి ఉంటుందని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.రెవిన్యూ శాఖకు సంబంధించి సకాలంలో మ్యుటేషన్లు, కరెక్షన్లు సరిదిద్దాలని తెలిపారు. ఫీల్డ్ పి.ఒ.ఎల్.ఆర్. పనులు త్వరగా పూర్తిచేయాలని, గ్రామ రెవిన్యూ అధికారులు జమాబంది నిర్వహించి ప్రతి సర్వే నంబరులో సాగుదారుల వివరాలు సరిగ్గా ఉన్నది లేనిది పరిశీలించాలని, రికార్డులలో అవసరమైన మార్పులు చేపట్టి సరయైనరికార్డు తయారు చేయాలని తెలిపారు మ్యుటేషన్ సంబంధించి కొనుగోలు జరిగిన భూములు, చనిపోయిన వారి భూములు వారసులకు బదలాయింపపు, పంపకాలు జరిగిన వివరాలను నమోదు పూర్తిచేయాలని, అదేవిధంగా 22(ఎ) భూముల%––%వివరాలు అందజేయాలన్నారు. ఈ సమావేశంలో ఐ.టి.డి.ఎ. ప్రోజెక్టు అధికారి సి. విష్ణుచరణ్, జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.వి.రమణ, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డా.ఎం.వి.జి.కృష్ణాజి, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.రఘురాం, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.డి.వి.రమణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

భూ రక్ష పథకంలో రీ సర్వే ప్రగతిపై సమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో మంగళ వారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్ సి హెచ్ సూర్యనారాయణ, ఏడి, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ త్రివిక్రమరావు, తెర్లాం మండలంలో జరుగుతున్నటువంటి జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం లో భాగంగా రీ సర్వే యొక్క ప్రగతిని సమీక్షించారు. ఈ సమీక్ష నందు ఇప్పటివరకు డిఎల్ఆర్ పూర్తి చేసిన 20 గ్రామాల్లో మ్యుటేషన్ లను మరియు పాతవలసిన వివిధ సర్వేరాళ్ల గురించి ఆరా తీయడం అయింది.అదే విదంగా లింగాపురం గ్రామమునకు వెళ్లి అక్కడ జరుగుతున్నటువంటి జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం లో భాగంగా జరుగుతున్నట్టువంటి గ్రౌండ్ ట్రూతింగ్ ను ఆకస్మికంగా పరిశీలించారు. కార్యక్రమంలో తహసిల్దార్ డీ.రాజేశ్వర్రావు ,మండల సర్వేయర్, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

సోంపురం,ఆతవ సచివాలయాలను సందర్శించిన ఎంపీడీఓ

అంగన్వాడి మెనూ అమలుపై అసంతృప్తి

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం, ఆతవ గ్రామ సచివాలయాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయి కూర్మనాద్ పట్నాయక్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్శన లో భాగంగా ఆయా సచివాలయ సిబ్బంది హాజరును,వాలంటీర్ల హాజరును పరిశీలించడం జరిగింది.అలాగే సచివాలయంలోని అన్ని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మెనూ అమలుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.అదేవిధంగా మండల పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. మొదటి తప్పుగా భావించి ఇకనైనా నేను సక్రమంగా మెనూ అమలు చేయాలని వంట సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి...

విశాలాంధ్ర-డెంకాడ: వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు అన్నారు. ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో రావడం తధ్యమని వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు అన్నారు డెంకాడ గ్రామపంచాయతీలో ఇదేం కర్మ రా మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి జరుగుతున్న అన్యాయాలను వివరించారు వైసిపి పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఒరిగినది ఏమీ లేదని ఈతకాయి ఇచ్చి తాటికాయ అంత లాగుతున్నాడని రానున్న రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓట్ల రూపంలో ఇంటికి సాగనంపటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ లీగల్ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు , రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ శివ రామ విద్యా సాగర్ నాయుడు ,టి ఎన్ ఎస్ ఎఫ్ అధ్యక్షులు పతివాడ తారక రామానాయుడు, విజయనగరం పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు , మాజీ పి హెచ్ సి చైర్మన్ దంతులూరి ప్రదీప్ రాజు , మాజీ సర్పంచ్ కోయనేని రమణ, ఎంపీటీసీ కొరడా కుమారి తదితరులు పాల్గొన్నారు.

గిరిజన నిరుద్యోగులకు ఉచిత శిక్షణ ఇవ్వాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : ఐటిడిఎ ఆధ్వర్యంలో గిరిజన నిరుద్యోగ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వాలని పలువురు గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు మంగళవారం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం విజయనగరం జిల్లాల విద్యార్థులు, నిరుద్యోగులు డిగ్రీ నుండి పీజీ వరకు వివిధ మరెన్నో సర్టిఫికెట్ కోర్సులు చదివి ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ కానిస్టేబుల్, గ్రూప్స్, రైల్వేశాఖల నుండి నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. గిరిజన నిరుద్యోగులు కోచింగ్లకు వెళ్ళడానికి వారు ఆర్థికంగా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయన్నారు కావున నిరుపేద గిరిజన విద్యార్థుల నిరుద్యోగుల కోచింగ్లకు వెళ్ళలేక ఉద్యోగాలలో విజయం సాధించలేకపోతున్నారన్నారు వారికి తక్షణమే పోటీ పరీక్షలకు శిక్షణలు గుమ్మలక్ష్మీపురం, సాలూరు వైటీసీ ల్లో ప్రారంభించాలన్నారు ఐటిడిఎ పరిధిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో మరికొంత మంది పాఠశాల సిబ్బంది సక్రమంగా విధులను కొనసాగించడం లేదని, కురుపాం మండలంలోని ఉన్న గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలని, పార్వతీపురం (కురుపాం) ఏకలవ్య ప్రిన్సిపాల్ డెప్యుటేషన్ ను రద్దు చేయాలన్నారు. ఈ మేరకు ఐటిడిఎపిఓ విష్ణువర్ధన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్ల సురేష్ గిరిజన విద్యార్థి సంఘం, దుక్క సీతారాం గిరిజన సమాఖ్య, మహిళా విభాగం కోలక గౌరమ్మ, బంగారురాజు తదితరులు ఉన్నారు.

జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం : జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమం సందర్భంగా మంగళ వారం మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డిపిఎమ్ఆర్ అంగవైకల్యం కలిగి ఉన్న కుష్టి రోగి గ్రస్తులకు స్వయం సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. మరుపల్లి పిహెచ్సి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి కృష్ణ రెడ్డి. డాక్టర్ అనూజ్ రాయి ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ రామేశ్వరి ప్రభు ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించడం అయింది. ఈ కార్యక్రమంలో 38 మంది అంగవైకల్యం కలిగినటువంటి కుష్టి వ్యాధి రోగులను వైద్య సేవలు అందించారు. సాలూరు వాస్తవ్యులైన చింతల శంకర్రావు సీనియర్ అసిస్టెంట్ గా విజయనగరం జిల్లా కోర్టులో విధులు నిర్వహిస్తున్నారు. ఆయన వ్యాధిగ్రస్తులకు ప్లాస్టిక్ డబ్బులు డ్రెస్సింగ్ మెటీరియల్ మరియు వ్యాధిగ్రస్తులకు ఆహారం మంచినీళ్లు అందించడం జరిగింది. కార్యక్రమంలో డి పి ఎం ఓ లు పి వెంకట రావు కే వెంకటేశ్వరరావు బీఎస్సీ సిబ్బంది మరియు ఏఎన్ఎం ఆశాలు సాలూరు స్వచ్ఛంద సంస్థ సభ్యులు విజయనగరం స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ జాతర తేదీలు ఖరారు

విశాలాంధ్ర-భోగాపురం : భోగాపురం గ్రామంలో వేంచేసి యున్న గ్రామ దేవత కనకదుర్గ అమ్మ వారి 59 వ పండగ ఉత్సవాలు ఫిబ్రవరి 6 నుండి 8 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త కందుల రఘుబాబు మంగళవారం గ్రామ పెద్దలు, ప్రజలు తో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేయారు. అలాగే పండగ మూడు రోజులు నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాల నిర్ణయం, పండగ నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు గురించి గ్రామస్తులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు .

రహదారి భద్రతను పర్యవేక్షించిన ఎస్ఐ, సిబ్బంది

ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న కేబుల్ వైర్లను తాళ్ళతో కడుతున్న వైనం

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని వంతెనపై పలు కేబుళ్ల వైర్లు, బిఎస్ఎన్ఎల్ వైర్లు రోడ్డుపై పడటం వల్ల ట్రాఫిక్ కు ఏర్పడుతున్న అంత రాయానికి ఎస్ ఐ నీలకంఠం, సిబ్బంది రామకృష్ణ, శంకరరావులు దగ్గరుండి వాటిని వంతెన గోడలకు తాళ్ళతో కట్టారు.సంక్రాంతి పండుగ సందర్భంగా వంతెనపై ఎప్పటికప్పుడు నిలుస్తున్న ట్రాఫిక్ నియంత్రణకు ఎస్పీ ఆదేశాలు మేరకు ఉదయం,సాయంత్రం సిబ్బంది ఏర్పాటు చేసినట్లు ఎస్ ఐ చెప్పారు. వాహనాల యజమానులు వేగంగా వెళ్ళి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. రోడ్డు నియమ నిబంధనలు ప్రతీ ఒక్కరూ పాటించాలని సూచించారు. ఎక్కువ మంది ప్రయాణికులతో ఆటోలు వెళ్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. తప్పని సరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని కోరారు.

నాడు-నేడు ఫేస్ బి2 స్కూల్ పనుల పురోగతిపై సమీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నాడు నేడు ఫేస్ బి2 స్కూల్స్ పనుల పురోగతి గూర్చి సమీక్షా సమావేశం మండల అభివృద్ధి అధికారి ఎస్ . రామకృష్ణ వారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశం నకు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డా.వీ. అప్పల స్వామి నాయుడు , సమగ్ర శిక్ష ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ వారు కే.జీ.జే. నాయుడు , ఈ.ఈ. కిషోర్ కుమార్ ,బొబ్బిలి ఈఈ హాజరై సమీక్ష నిర్వహించారు.

స్వామీ వివేకానంద మాట ఏబీవీపీ బాట

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా నగరం లోస్థానిక మయూర కూడలి నుండి గురజాడ గ్రంధాలయం వరకు ర్యాలీ చేస్తూ వివేకానంద విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది ఈ సందర్భంగా రాజాన రమణ మాట్లాడుతూ భారతదేశం గొప్పతనం ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామీ వివేకా నంద అని ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు .ప్రతిమహిళల్లో తల్లి నీ చెల్లి దేవతలు చూసే సంస్కృతి సంప్రదాయం మనది అని స్వామీ వివేకానంద పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వంశీ కుమార్,అనిల్,అరుణ్, సాయికుమార్, మాధవ,వంశీ కళాశాల విద్యార్థులు యువత పాల్గొన్నారు.

వైభవంగా పక్కిగ్రామ దేవత పండగ

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం, పక్కి గ్రామం లో గ్రామ దేవత పెద్ద పోలమ్మ అమ్మవారి పండుగ ను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, ఆయన సోదరులు శంబంగి వేణుగోపాల నాయుడు ఆధ్వర్యంలో గ్రామ దేవత పండుగ సందర్భంగా మేళా తాళాలు,తప్పిటి గుళ్ళు, ఘటాలు మధ్యలో అమ్మవారు ఊరంతా ఊరేగింపు చేశారు. మధ్యాహ్నం మూడు వరకు అందరూ అమ్మవారి దర్శనం చేసుకోగా, మధ్యాహ్నం మూడు గంటల నుంచి సిరిమాను పురవీధుల్లో ఊరేగించారు. ఎమ్మెల్యే శంబంగి గ్రామ దేవతకు పూజలు చేసి సిరిమానుకు పూజలు చేశారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి, గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్న దొర, జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య,రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు,వైసిపి సీనియర్ నాయకులు సూర్యనారాయణ రాజు మరికొందరు ప్రముఖులు పాల్గొన్నారు. మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి బేబీనాయన లు గ్రామ దేవత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

నిరుపేద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : పూర్వీకులు అలవరిచిన సేవా భావాన్ని నేటితరం ఆర్యవైశ్యులు కూడా కొనసాగించడం ఎంతైనా అభినందనీయమని నగర డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి ఈశ్వర్ కౌశిక్ లు అన్నారు. మంగళవారం కస్పా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిరుపేద ఆర్యవైశ్యులకు ధనుర్మాస సంక్రాంతి సంబరాల నిత్యవసర సరుకుల పంపిణీ ఉచితంగా పంపిణీ చేశారు. ముందుగా శ్రీ వాసవి చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను ఆదుకోవడం ఎంతైనా అభినందనీయం అన్నారు. 50 రకాల నిత్యవసర సరుకులను ఒక కిట్ గా ఏర్పాటు చేసి, 200 మంది నిరుపేదలకు అందివ్వడం సంఘం సేవ నిరతికి నిదర్శనం అన్నారు. త్వరలోనే భవనాన్ని ఆధునికరించి నూతన భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా భావితరాలకు మనం ఇచ్చిన ఆస్తిగా భావించాలని అన్నారు. సంఘం అధ్యక్షులు వెత్స శ్రీనివాసరావు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి సేవ స్ఫూర్తి, వారి సూచన లతో పలు సేవాకార్యక్రమాలు చేపడుతూ, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ఆర్యవైశ్య పేదలు కూడా సంక్రాంతి చేసుకోవాలని ఉద్దేశంతో సంఘం సభ్యులందరూ కలిసి ఆరు లక్షల రూపాయల వ్యయంతో 50 రకాల నిత్యవసర సరుకులను కొనుగోలు చేసి, ఉచితంగా నిరుపేద ఆర్యవైశ్యులకు అంద చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు డిప్యూటీ మేయర్ శ్రావణి, ఈశ్వర్ కౌశిక్ దంపతులను ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ముత్యాల నాగేశ్వరరావు, ప్రాజెక్ట్ చైర్మన్ పూ సర్ల మణికంఠ, వెత్స నాగు, వెత్ససాయిబాబా, మండ రమేష్, ఆలవెల్లి వెంకటరాజు, వెత్స రాజా , కోశాధికారి కోలగట్ల కామేష్ తదితరులు మాట్లాడారు.

నాటు సారా నివారణకు ఆపరేషన్ పరివర్తనకు ప్రజల నుండి విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలం చిత్రకోట బొడ్డవలస పంచాయతీ పరిధిలో లో గల వెలగవలస గ్రామంలో నాటుసారా నివారణ ఆపరేషన్ పరివర్తన అవగాహనా కార్యక్రమం ను బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్ ఆధ్వర్యంలో నాటుసారా నివారణ గురించి ఆపరేషన్ పరివర్తన అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సీ.ఐ. జైభీమ్ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ , ప్రజలకు నాటుసారా తాగటం వలన కలిగే కష్ట, నష్టాలను వివరించారు. నాటుసారా కి బానిస అవటం వలన కలిగే అనారోగ్య సమస్య లను సచిత్రం గా వివరించారు. అంతే కాకుండా నాటుసారా వలన కుటుంబ బాంధవ్యాలు చిన్నాభిన్నం అవుతాయని, సమాజం లో గౌరవాన్ని కోల్పోతారని, ఆర్థిక వెనకబాటుకు గురౌతారని తెలిపారు. గ్రామంలో నాటుసారా అలవాటు ఉన్నవారు తమ అలవాటును పూర్తిగా మానుకొని మత్తు నుంచి తేరుకోవాలని తమ కుటుంబ సభ్యులతో ఆరోగ్యం గా సంతోషం గా జీవించాలని గ్రామ పెద్దలు మహిళలు మరియు గ్రామస్థులందరు నాటుసారా నిర్మూలనకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బందికి సహకరించాలని కోరారు. కార్యక్రమం లో వెలగవలస గ్రామ పెద్దలు బొంగు త్రినాథ, తమ్మిరెడ్డి సత్యం నాయుడు, బొత్స శంకర్రావు, ప్రసాద్, గొట్టపు మురళి మరియు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు

ఎమ్మెల్యే అలజంగి జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకే ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే అలసంగి జోగారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎమ్మార్ నగరం గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. వివిధ గదులను సర్పంచ్ వంగపండు లక్ష్మి, ఎంపీటీసీ బడే రామారావు లచే ప్రారంభలు చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సచివాలయాలకు నూతన భవనాలను మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా ఈ భవనాన్ని పూర్తిచేసి ప్రారంభించుకొని గ్రామ ప్రజలకు అంకితం చేయడం జరిగిందని అన్నారు. ఏ ఒక్క సమస్యను సచివాలయంలో పెండింగ్ ఉంచకుండా పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వంగపండు త్రినాధ నాయుడు నాయుడు, ఎంపీపీ మజ్జి శోభారాణి వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాధ రావు, పిఆర్ ఈఈ డాక్టర్ ఎం వి ఆర్ కృష్ణాజి , ఏఈ చంద్రమౌళి, చిన్న బండపల్లి సర్పంచ్ గండి శంకర్రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ భీమవరం కృష్ణమూర్తి, ములగ మాజీ సర్పంచ్ మడక విశ్వనాథం, సంఘం వలస సర్పంచ్ శ్రీరంజన్, వెంకంపేట వైసిపి నాయకులు తీల్లా శివునాయుడు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు అత్యధిక లో పాల్గొన్నారు.

గడప గడపకు ఎమ్మెల్యే కడుబండికి ఘన స్వాగతం

రంగువల్లులతో ఆహ్వానం పలికిన గ్రామ ప్రజలు

ఆనందోత్సాహాల నడుమ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం గ్రామ సచివాలయంలో మంగళ వారం 154వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన శృంగవరపుకోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుకి ప్రతి ఇంటి ముందు రంగుల ముగ్గులు వేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మురిపిండి గంగరాజు ఎంపీటీసీ ఆకుల సత్యనారాయణ సారధ్యంలో ఏర్పాటు చేసిన మహిళల కోలాటంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు(సతీష్) జెడ్పీటీసీ శానాపతి అప్పారావు మండల ప్రజాప్రతినిధులు పాల్గొని కోలాటం చేసి ఆనందోత్సవం వ్యక్తం చేశారు. అనంతరం గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పథకాల అందుతున్నది లేనిది అరా తీసి ప్రజల సమస్యల తెలుసుకొని తక్షణ పరిష్కార దిశగా గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లకు సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మమ్ములూరి జగ్గు బాబు మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, నేడ్ కేఫ్ డైరెక్టర్ చలుమూరి పద్మావతి జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మెరపల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ సన్యాసి నాయుడు కోపరేటివ్ మాజీ అధ్యక్షులు గండి శ్రీరామమూర్తి, అరిగిపాలెం ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ ఆయా గ్రామాల సర్పంచులు బోజంకి రామనాయుడు చెలిబోని ముసలి నాయుడు గొంప వేమన రాము, వి.వి శర్మ, నాయకులు ద్వారపూడి గంగునాయుడు బొద్దు శ్రీనివాస్, డి.సన్యాసిరావు వెంకటరమణ, బుద్ధ అప్పల నాయుడు నౌడు శ్రీనివాస్‌రావు, ఉగ్గిన శ్రీనివాస్, చింతల గోవింద తదితర్లు పాల్గొన్నారు.

విజయవంతంగా మైత్రి మీడియా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : మన సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు తెలియజేయాలన్న సంకల్పంతో మైత్రి మీడియా జీ తెలుగు సంయుక్తంగా టీవి నిర్వహించిన మైత్రి మీడియా సంక్రాంతి సంబరాలు విజయవంతంగా ముగియడం ఎంతో సంతోషదాయకమని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఈ విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మైత్రి మీడియా మేనేజింగ్ డైరెక్టర్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు .మైత్రి మీడియా సంక్రాంతి సంబరాలు ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతున్న మైత్రి మీడియా వినూత్నమైన ప్రసారాలతో అద్భుతమైన కార్యక్రమాలతో వినూత్న టెక్నాలజీతో నిరంతరం వినోద విజ్ఞాన సందేశాత్మక ప్రయోజనాత్మక కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు. మైత్రి మీడియా డైరెక్టర్ అవనాపు విక్రమ్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగైపోకుండా పవితరాలకు అందాలని తరతరాలు కొనసాగాలున్న ఉద్దేశంతో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మైత్రి మీడియా డైరెక్టర్లు సీతారామరాజు నకుల్ వర్మ లు మాట్లాడుతూ మేనేజింగ్ డైరెక్టర్ మజ్జి శ్రీనివాసరావు సూచనల మేరకు మైత్రి మీడియా ప్రసారాలను ప్రజలకు వినోదంతో పాటు విజ్ఞానం ప్రయోజనం చేకూర్చే విధంగా కొనసాగిస్తామన్నారు. సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి అతిథిగా హాజరైన బిగ్ బాస్ ఫేం సిరి మాట్లాడుతూ తన చిన్నతనంలో తమ కుటుంబంలో జరిగిన సంక్రాంతి సంబ రాలు గుర్తుకువచ్చాయన్నారు. సంబరాల్లో భాగంగా రంగవల్లుల పోటీ రంగోలి నిర్వహించింది పోటీలో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన వందలాది మంది మహిళలు పాల్గొని రంగవల్లులు ప్రదర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రంగవల్లుల పోటీలో ప్రథమ బహుమతిగా రూ.50 వేలు ద్వితీయ బహుమతిగా బంగారు నక్లెస్, తృతీయ బహుమతిగా బంగారు చెవి దిద్దులు అంద జేశారు. 10 వెండి కన్సిలేషన్ బహుమతులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కాంప్లిమెంట్ బహుమతి అందచేశారు మన సాంప్రదాయం ప్రతిబింబించే విధంగా భోగి మంటలను ఏర్పాటు చేశారు గంగిరెద్దులు హరిదాసులు సంబరాల్లో సందడి చేశారు చిన్నారి బాలబాలికలకు మైత్రి మీడియా ఫస్ట్ క్రై సంస్థ లు సంయుక్తంగా కిడ్స్ ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ ను నిర్వహించాయి కార్యక్రమంలో పాల్గొన్న న్యాయ నిర్ణేతలకు పోటీల్లో పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు అతిథులకు ప్రముఖులకు శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి సత్కరించారు

ఉత్తరాంధ్ర యువత భవిత కోసమే జనసేన పోరాటం

12న జనసేన తలపెట్టిన యువశక్తి ని విజయవంతం చేయండి

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఉత్తరాంధ్ర లోని యువత భవిత కోసమే జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఈ నెల12న శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో 'యువశక్తి' కార్యక్రమం తలపెట్టారని, ఈ కార్యక్రమంలో వేలాదిమంది యువకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎస్.కోట నియోజకవర్గ పరిశీలకులు చిలకం మధుసూదనరెడ్డి పిలుపునిచ్చారు. ఎస్.కోట జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, పారిశ్రామిక వృద్ధి లేక కుటుంబాల వలసలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర వెనుకబాటుపై జనసేన యువశక్తి పేరుతో పోరాటం మొదలు పెట్టిందని, ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజాదరణ మెండుగా ఉన్న పవన్ కళ్యాణ్ ని చూస్తే ప్రభుత్వం జడుసుకుంటోందని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ అత్యధిక సీట్లను కైవసం చేసుకుంటుందని, ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపడతారని జోస్యం చెప్పారు. యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు మరింతగా కష్టపడాలని హితవు చెప్పారు. పార్టీ జిల్లా నాయకుడు వబ్బిన సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్.కోట నియోజకవర్గంలో జనసేన బలంగా ఉందని, అత్యధిక సంఖ్యలో హాజరయ్యే యువకులు, ప్రజలు కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు సమావేశంలో నియోజకవర్గ నాయకులు వబ్బిన సన్యాసినాయుడు, పెడిరెడ్ల రాజశేఖర్, జనసేన ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షుడు కొట్యాడ రామకోటి, కొత్తవలస మండల అధ్యక్షుడు ఎస్.సతీష్, వేపాడ మండల అధ్యక్షుడు సుంకరి అప్పారావు తదితరులు మాట్లాడారు. సమావేశంలో ఎల్.కోట నుండి ఫిరాజ్, జామి వర్మరాజు, నాయకులు మోపాడ చిన్ని, పి.చంటి, నియోజకవర్గ పరిధిలోని పలుమండలాలకు చెందిన యువ నాయకులు పాల్గొన్నారు.

ఇల్లు కట్టుకునే ఆర్థిక పరిస్థితి మాకు లేదు...

- భూదేవి ముందు గిరిజనులు ఆవేదన



విశాలాంధ్ర-సీతంపేట: మన్యం ప్రాంతంలో జగనన్న ఇల్లు ప్రభుత్వం నిర్మించి పేద గిరిజనక్కు ఇస్తారని ఎంతో సంబరపడ్డాం. తీరా చూస్తే మీరే కట్టుకొండని ఈ ప్రభుత్వం అనటం ఇళ్ళు కట్టుకొనుటకు ఇసుక కొరత బిల్డింగ్ మెటీరియల్ అధిక రేట్లతో మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఇల్లు నిర్మించుకోవడం తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండడంతో ప్రభుత్వం వారు మూడున్నరేళ్ళ తర్వాత చల్ల కబురు అందించారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సీతంపేట మండలం లోని వెలగాపురం గిరిజనులు.ఇల్లు స్థలాలకు కొదువలేదు గాని కట్టుకోవటానికి డబ్బులు లేవని తెలిపారు. ముందుగా పెట్టుబడి పెట్టుకుని నిర్మించుకునే స్తోమత లేదని ప్రభుత్వమే స్పందించి నిర్మించేలా ఐటిడిఎ దృష్టికి తీసుకెళ్లాలని భూదేవి తో అన్నారు.ముప్పై ఏళ్ల క్రితం టిడిపి హాయంలో నిర్మించి ఇచ్చిన ఇల్లు శిథిలావస్తకు వచ్చాయన్నారు. దీనిపై భూదేవి మాట్లాడుతూ ఐటిడిఎ పిఓ తో ఇల్లు సమస్య తీసుకెళ్లి మాట్లాడుతానన్నారు.

రూరల్ సీఐ ఉపేంద్ర వంగర పోలీసు స్టేషన్ సందర్శన

విశాలాంధ్ర-వంగర : రాజాం రూరల్ సీఐ గా బాధ్యతలు చేపట్టిన ఉపేంద్ర వంగర పోలీసు స్టేషన్ ను సందర్శించారు. ఆయన ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటి సారిగా మంగళవారం వంగర పోలీస్ స్టేషన్ నులక్ష్మింపేట గ్రామాన్ని సందర్శించారు.లక్ష్మింపేట కేసు,అక్కడ పరిస్థితులు పై ఎస్.ఐబి.లోకేశ్వరరావు తో చర్చించారు.అనంతరం వంగర పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న అన్ని గ్రామాల పరిస్థితులు, తదితర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పోలీసులు ప్రజలతోకలిసి మమేకంగా,అందరితో ఉండాలన్నారు. పోలీసులను చూసి ప్రజలుభయభ్రాంతులకు గురయ్యే లా వ్యవహరించకూడదని సిబ్బందిని కోరారు. అనంతరం వంగర పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఆయనతో ఎస్.ఐలోకేశ్వరారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలోని సికెఎం ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలోమంగళవారం వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించారు. భోగ భాగ్యాల భోగిమంట వేసి విద్యార్థునులు నృత్యాలు చేశారు. అలాగే రంగవల్లి, మెహందీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, కళాసాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌర సరఫరాలకు సమీకృత కాల్ సెంటర్

జాయింట్ కలెక్టర్ ఆనంద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పౌర సరఫరాల శాఖ అంశాలకు సంబంధించి విజయవాడలో సమీకృత కాల్ సెంటర్ ను ఏర్పాటు చేశారని జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు.కాల్ సెంటర్ లో 10 మంది కాల్ సెంటర్ ఎక్జిక్యూటివ్ లు ఉంటారని ఆయన పేర్కొన్నారు. కాల్ సెంటర్ మంగళ వారం నుండే పనిచేయడం ప్రారంభించిందని,ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్), ధాన్యం కొనుగోలు, తూనికలు-కొలతలు, వినియోగదారుల రక్షణ తదితర పౌరసరఫరాల సంబంధ అంశాల పట్ల సమస్యలను పరిష్కరిస్తుందని, అవసరమగు సమాచారం అందిస్తుందని వివరించారు. రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన సమీకృత కాల్ సెంటర్ సేవలను ప్రజలు వినియోగించు కోవాలని ఆయన కోరారు.

భూహక్కు పత్రాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయండి

తహశీల్దార్లను ఆదేశించిన జేసీ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: రీ-సర్వే పూర్తయిన ప్రాంతాల్లో సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసి భూహక్కు పత్రాలను సంబంధిత భూయజమానులకు త్వరితగతిన అందజేయాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తహశీల్దార్లను ఆదేశించారు. ఖాతా నంబరు, ఎల్.పి.ఎం. నంబర్లలో తప్పులుంటే తప్ప భూహక్కు పత్రాల పంపిణీని ఆపొద్దని తహశీల్దార్లకు సూచించారు. రీ- సర్వే ప్రక్రియ, భూహక్కు పత్రాల పంపిణీ గురించి జిల్లాలోని తహశీల్దార్లతో ఆయన గూగుల్ మీట్స్ ద్వారా మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా నివేదికలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. గడువు చాలా తక్కువ ఉందని కావున అందరూ సమన్వయంతో రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని, సర్వే పూర్తయిన చోట్ల సంబంధిత భూహక్కు పత్రాలను సంక్రాంతి పండగకు ముందే రైతులకు అందజేయాలని ఆదేశించారు. మ్యుటేషన్ రిక్వెస్టులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ డివిజన్లకు వచ్చిన భూహక్కు పత్రాలను పంపిణీకి ముందే ఆర్డీవోలు పరిశీలించాలని, తప్పులేమైనా ఉంటే సవరణకు సిఫార్సు చేయాలని పేర్కొన్నారు. పండగలకు అందరూ వస్తారు కాబట్టి ప్రత్యేక క్యాంపైన్ ద్వారా సంబంధిత ఫోటోలు సేకరించి అప్‌లోడ్ చేయాలని ఆయా మండలాల తహశీల్దార్లను ఆదేశించారు. జాయింట్ పట్టాలను కూడా పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, విజయనగరం, చీపురుపల్లి, బొబ్బిలి ఆర్డీవోలు సూర్యకళ, అప్పారావు, శేషశైలజా, అన్ని మండలాల తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధి మీడియా

ఏడీ రమేష్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా వ్యవహరిస్తుందని,ఆ విషయంలో వాజీ చానల్ సఫలీకృతమైందని పౌరసంబంధాల శాఖ అసిస్టెంట్ డైరక్టర్ డి.రమేష్ పేర్కొన్నారు. ఈ రోజు ఉదయం వాజీ చానల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని యూట్యూబ్ సబ్‌స్క్రయిబర్ల విజేతలకు ఆయన చేతులమీదుగా బహుమతులను అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 27 ఏళ్లగా రాజకీయాలకు అతీతంగా, ప్రజలకు,ప్రభుత్వానికి, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా నిలుస్తూ సమస్యలను పరిష్కరించడంలో తనదైన పాత్రను పోషిస్తుందని అభినందించారు. ఈ సందర్భంగా రమేష్‌ను దుశ్శాలువాతో సత్కరించారు.

బాదుడే బాదుడు కు అనూహ్య స్పందన

విశాలాంధ్ర -పార్వతీపురం: నియోజకవర్గంలో ఇదేంఖర్మ -మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు వంటి కార్యక్రమాలకు అన్ని గ్రామాల్లో అనూహ్య స్పందన లభిస్తుందని టీడీపి నియోజక వర్గ సీనియర్ నేత గర్భాపు ఉదయభాను తెలిపారు. మంగళవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.గత మూడున్నరేళ్ల వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి టీడీపీ నాయకులు పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన కార్యక్రమాలలో విస్తృతంగా తెలియజేస్తున్నట్లు చెప్పారు అన్ని గ్రామాలలో టిడిపి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు ప్రజలనుండి స్పందన బాగా ఉందన్నారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీఓ1ను ఉపసంహరణ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం జారీచేసిన ఈజీఓ స్వేచ్ఛను హరించే విధంగా ఉందన్నారు. టిడిపి నాయకులు, అభిమానులు కార్యకర్త లు కలసికట్టుగా పార్టీ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు.

పండుగ దృష్ట్యా పరిసరాలు పరిశుభ్రం

విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని జోగమ్మపేట గ్రామంలో సంక్రాంతి పండు గకు ముందు నిర్వహించే సుబ్బమ్మ పేరంటాల పండగ సంధర్భంగా ప్రధాన రహదారి, గుడికి వెళ్ళే రహదారి, జోగమ్మ పేట నుండి ఇప్పలవలస వైపు వెళ్ళే రహదారిని జెసిబితో శుభ్రం చేస్తున్నట్లు సర్పంచ్ కె.సింహాచలం చెప్పారు. సుబ్బమ్మ పేరంటాలను వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో గ్రామంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పలవలస వైపు వెళ్ళే రహదారిలో మరుగుదొడ్లు నివారణకు సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయడం గమనార్హం.

వైసిపి దోపిడీని అరికట్టాలి : గొంపకృష్ణ



విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో వైసిపి దుష్ట పరిపాలనను ప్రజలే అంతమొందించాలని, రాష్ట్రాన్ని పూర్తిగా సర్వనాశనం చేసేసారని టిడిపి నియోజకవర్గ నాయకుడు గొంప కృష్ణ అన్నారు. మండలం లోని జెడివలసలో. మంగళవారం రాత్రి ఇదేం కర్మ రా బాబు మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని స్థానిక మండల తెలుగు యువత అధ్యక్షుడు రాయవరపు శంకర్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గొంప కృష్ణ ముందుగా గ్రామంలో జరిగిన ర్యాలీలో పాల్గొని అనంతరం గ్రామసభలో మాట్లాడారు. రాష్ట్రం మొత్తం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని ఈ కష్టం నుంచి మనల్ని గట్టెక్కించేది కేవలం చంద్రబాబు నాయుడు మాత్రమేనని తెలిపారు. వైసీపీ పాలనలో భూ కబ్జాలు పెరిగిపోయాయి అన్నారు. సంక్షేమ పాలన పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు గ్రహించాలన్నారు. ఒక్క ఛాన్స్ అనే పేరుతో వచ్చి ప్రజలను పూర్తిగా మోసం చేసి నవరత్నాల పేరుతో నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం, గూండాయిజం బాగా పెరిగిపోయిందన్నారు. చంద్రబాబు నాయుడు పట్ల ప్రజలు తమ ఆదరణ తగ్గలేదని ఆయన సభల్లోనే చూపించారన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రజల దేనిని సూచించారు .ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బందారు పెద్దబాబు, మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్ ,సీనియర్ నాయకులు రెడ్డి పైడి బాబు, నియోజకవర్గ నాయకులు గోరపల్లి రాము తదితరులు పాల్గొన్నారు .